# కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు అందించాలి

- అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న వైసీపీ తీరును ప్రజలు గమనించాలి..
- 20 లక్షలతో వ్యయంతో పార్కు అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె



**పటమట, మార్చి 12(ఆంధ్రప్రభ) :** కూటమి ప్రభుత్వం హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న వైఎస్సార్‌సీపీ తీరును ప్రజలు గమనించాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు అండగా ఉండి వారి ఆశీస్సులను అభ్యర్థించారు. గురువారం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్‌లోని కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ 1వ లైన్ చివర డైరీ ఎంప్లాయిస్ కాలనీలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ పిల్లలు ఆడుకోవడానికి పెద్దలకు ఆహ్లాదం కలిగించడానికి నియోజకవర్గంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ డివిజన్‌లో డ్రైయినేజీ సమస్య పరిష్కారించడానికి స్ట్రామ్ వాటర్ నిధులతో పర్కిరిస్తామన్నారు. నగరంలోని డ్రైనేజీ, వర్షం నీరు నిల్వ కాకుండా ఉండేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా డీపీఆర్ ను సిద్ధం చేయిస్తున్నారని, ఆ డీపీఆర్ సిద్దం అయ్యి అందరి ఆమోదం పొందిన తర్వాత పనులు ప్రారంభిస్తారన్నారు. ఆ డీపీఆర్ ద్వారా పనులు పూర్తయితే నగరంలోని డ్రైనేజీ సమస్యలతో పాటుగా చుక్క వర్షం నీరు కూడా రోడ్డుపై నిల్వ ఉండదని తెలిపారు. డీపీఆర్ అమలు చేయడానికి ఎన్ని వేల కోట్ల రూపాయలు అవసరమైనా ఆ నిధులను మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నగర పరిధిలో ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఫ్లై-వోవర్లు, ప్రధాన రహదారులను నిర్మాణం చేశామని, అవుటర్ రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు కూడా కొంత పూర్తి అయ్యాయని చెప్పారు. కొత్తగా కనకదుర్గమ్మ గుడి నుంచి బెంజ్‌సర్కిల్ వరకు, బెంజ్‌సర్కిల్ నుంచి పెనమలూరు వరకు ఫ్లై-వోవర్ల నిర్మాణం ప్రారంభదశలో ఉన్నాయన్నారు. అమరావతిలో ఎల్అండ్‌టీ వారు చేపట్టిను పనుల కోసం తెచ్చిన పైపులను తగులబెట్టిన సంఘటనలో విచారణ జరుగుతోందని, విచారణ పూర్తి అయిన తర్వాత దోషులను కూటమి ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు అడ్డుపడటం సరికాదన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందితే ఇక్కడ ఉన్న యువతకే ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రంలో జరుగుతున్న అంశాలను ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలోని ప్రజలు అందరూ కూటమి ప్రభుత్వానికి అండగా ఉండి ఆశీస్సులను అందించాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు.

# సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్వోసీ పత్రాలు అందజేత



ఎల్వోసీలను అందజేస్తున్న దృశ్యం

**భవానిపురం, మార్చి 12( ఆంధ్రప్రభ) :** 40 వ డివిజన్ కు చెందిన గోరంట్ల లక్ష్మీ బ్రెయిన్ హేమరేజ్ తో బాధ పడుతోంది.ఆమెకు సర్జరీ కోసం 16 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.అంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆమె పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయాన్ని సంప్రదించింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆమెకు వైద్య కోసం 16,00,000/ రూపాయలు సాయం చేయాలంటూ సీఎం రిలీఫ్ ఫండ్ కు లేఖ రాసారు.దీనికి సంబంధించిన ఎల్వోసీ ను బాధితురాలి కుటుంబ సభ్యులకు అంద చేశారు. భవానిపురం 43 వ డివిజన్ కు చెందిన షేక్ నాసర్ బీ గుండె కు సంబంధించిన సమస్యతో బాధ పడుతోంది. ఆమెకు సర్జరీ చేయాలని, అందుకు కాను 4,69,000/ రూపాయలు వ్యయం అవుతుందని వైద్యులు సూచించారూ. ఆమె ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను సంప్రదించింది.ఆయన ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి విషయాన్ని తీసుకు వెళ్లారు.ఎమ్మెల్యే సుజనా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం లేఖ రాసారు. దీనికి సంబంధించిన ఎల్వోసీ పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అంద చేశారు . కార్యక్రమంలో ప్రత్తిపాటి శ్రీధర్, 40 వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చిన సుబ్బయ్య, 41 వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు సంతోష్ కుమార్ ,జనసేన నాయకుడు గౌరీ శంకర్, 43 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు మోరుబోయిన రాంబాబు, జనసేన అధ్యక్షుడు కోటేశ్వరరావు తదితరులు పాల్గొనారు.

### ఎంపీటీసీ సభ్యురాలు బొంతు సరోజిని అధ్వర్యంలో

# ఘనంగా వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం

- క్యాన్సర్ బాధితురాలికి రూ. 12,500 ఆర్థిక సాయం
- నున్న వీఆర్వో కార్యాలయానికి మంచి నీటి కూలర్..
- ఆర్‌సి ఎం చర్చి అభివృద్ధికి విరాళం..



క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం అందజేస్తున్న వైసీపీ నాయకురాలు బొంతు సరోజిని

**విజయవాడ రూరల్, మార్చి 12 (ఆంధ్రప్రభ):** విజయవాడ రూరల్ మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నున్న గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు బొంతు సరోజిని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలోని రంగ బొమ్మ సెంటర్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎంపీటీసీ సరోజిని, ఆమె భర్త మరియు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బొంతు సాంబిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మేడూరి మరియమ్మకు చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.12,500 ఆర్థిక సహాయాన్ని ఎంపీటీసీ సరోజిని అందజేశారు. అదేవిధంగా నున్న గ్రామంలోని వీఆర్వో కార్యాలయానికి సుమారు రూ.9,500 విలువైన మంచినీటి కూలర్‌ను బహూకరించారు. గ్రామంలోని ఆర్ సి ఎం చర్చి అభివృద్ధి కోసం రూ.10,000 విరాళాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యురాలు సరోజిని మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం నుంచి గ్రామంలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ విజయం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజీవరెడ్డి, ఎస్‌కే హుస్సేన్, ఎస్‌కే రమేష్, యేసురాజు, శివకృష్ణ దుంపల సింహాచలం, జూపపూడి కృష్ణ గంగాధర్, వెంకట్రావు, నిరంజన్, జ్ఞానేష్ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



చోడవరంలో వైసీపీ జెండాను ఎగరవేస్తున్న వైసీపీ నాయకులు

**పెనమలూరు, మార్చి 12(ఆంధ్రప్రభ) :** పెనమలూరు మండలం చోడవరం గ్రామంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పెనమలూరు నియోజకవర్గ పరిధి లో గల చోడవరం గ్రామంలో కోదండ రామాలయం వద్ద బీసీ నాయకుడు మండూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు లామ్ రామారావు కలిసి పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం వారు జగన్మోహన్ రెడ్డి పరిపాలన పార్టీ అభివృద్ధికి ఆయనకు అండదండగా నిలవాలంటూ ప్రమాణం చేసుకున్నారు.

**CHANGE OF NAME**

I, **SURAPANENI R CHOWDARY** S/o. **SURAPANENI SARAT BABU** (Old name) R/o. D.No. 2-85/a, 2nd Ward, Panchayati Bazar, Tarigoppula, Unguturu Mandal, Krishna District. I have changed my name from **SURAPANENI R CHOWDARY** S/o. **SURAPANENI SARAT BABU** (Old name) to **SURAPANENI RAKESH CHOWDARY** S/o **SURAPANENI SARATH BABU** (New name). Henceforth I will be called as **SURAPANENI RAKESH CHOWDARY** S/o **SURAPANENI SARATH BABU** (New name) for all purposes.

**CHANGE OF SURNAME**

I, **HAFEEZ KHAN,** (Old Name) S/O: ADAM KHAN, resident of D.NO:18-51, NEW SANATHNAGAR ROAD, NEAR MASJID AQSA, 2ND CROSS, KANURU, VIJAYAWADA, NTR DISTRICT -520007, A.P, India Hence I have Changed My Surname to Known As **PATHAN HAFEEZ KHAN** (New Name ) hereafter My Surname is Known As **PATHAN HAFEEZ KHAN** (New Name)

**CHANGE OF NAME**

I, **SUBHASHINI CHEVETI,** (Old Name) W/O.DAS CHEVETI, resident of F.No.11-10, TF-4, SAI BABA RESIDENCY, YADAVULA BAZAR, PRASADAMPADU, VIJAYAWADA, NTR District -521108, A.P, India Hence I have Changed My Surname to **SUBHASHINI KUMMARI** (New Name) hereafter My Surname is Known As **SUBHASHINI KUMMARI.** (New Name)

**CHANGE OF NAME**

I, **SAYYAD AZIZUNNISA,** (Old Name) W/O: SHAIK JALAL, resident of D.NO:58-6-30/C, KARANAM GARI STREET, PATAMAT, WARD-44, VIJAYAWADA, NTR DISTRICT - 520010, A.P, India Hence I have Changed My Name to **SHAIK AZIZUNISA** (New Name) hereafter My Name is Known As **SHAIK AZIZUNISA** (New Name)

**CHANGE OF NAME**

I, **KATHI VENAKTA RAMA RAO,** (Old Name) S/o. VENKATESWARA RAO KATHI, resident of D.No. 63-19-8, B COLONY, KONDAPALLI, IBRAHIM PATNAM MANDAL, NTR District - 521228, A.P, India Hence I have Changed My Name to **KATHI VENKATA RAMA RAO** (New Name) hereafter My Name is Known As **KATHI VENKATA RAMA RAO** (New Name)

**CHANGE OF NAME**

I, **JAIN PRACHI SREEPAL** (OLD Name)Resident Of 6-9-10, GEV RADHA MADHAV ENCLAVE, FLATNO-405, SIDDARTHA NAGAR, VIJAYAWADA, NTR DISTRICT- 520010, A.P, india. Hence I have changed my name to **PRACHI JAIN** W/O AYUSH JAIN Here after my name is known as **PRACHI JAIN** (New Name)

**కెనరా బ్యాంక్ Canara Bank** — A Government of India Undertaking
నాగార్జున నగర్ బ్రాంచ్ విజయవాడ. ఫోన్ : 83338 13827

**లాకర్ ఓపెనింగ్ (బ్రేక్ ఓపెన్) నోటీసు**

కెనరా బ్యాంక్ యొక్క నాగార్జున నగర్ శాఖలో శ్రీమతి కోనేరు విజయ శ్రీ, సుమన్ సురేష్ నాయక్ మరియు కోనేరు **వెంకట కృష్ణారావు వారు** సేఫ్ డిపాజిట్ లాకర్ల సౌకర్యాన్ని పొందారని సంబంధిత వ్యక్తులందరికీ మరియు సాధారణంగా ప్రజలకు పబ్లిక్ నోటీసు ఇవ్వబడుతుంది. **కెనరా బ్యాంక్, నాగార్జున నగర్ బ్రాంచ్** నుండి ఇప్పటికే మా బ్యాంక్ రికార్డుల ప్రకారం లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థనతో మా బ్యాంక్ రికార్డ్‌ల ప్రకారం అందుబాటులో ఉన్న తాజా చిరునామాలో లాకర్ అద్దెదారులకు/LOAకి అక్నాలెడ్జ్‌మెంట్ (AD)తో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లేఖలు / నోటీసులను ఇప్పటికే పంపడమైనది. అయినసూ, లాకర్ అద్దెదారులు/LOA మా శాఖను సంప్రదించలేదు మరియు లాకర్ అద్దె బకాయిలను చెల్లించలేదు. క్రింద పేర్కొన్న లాకర్ హైరర్లు మరియు వారి చట్టపరమైన వారసులు దీనిని తుది నోటీసుగా పరిగణించి, అవసరమైన పత్రాలతో మా శాఖను సంప్రదించవలసిందిగా అభ్యర్థించడమైనది. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 30 రోజులలోపు లాకర్ అద్దె బకాయిలను చెల్లించండి, అది విఫలమైతే బ్యాంక్ ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా **లాకర్లను తెరువబడును** మరియు దాని అద్దెదారులు మరియు వారి చట్టపరమైన ప్రతినిధులు బాధ్యులగుదురు.

| వ.నెం. | లాకర్ నెం. | లాకర్ అద్దె బకాయి | లాకర్ అద్దెదారు పేరు & చిరునామా |
|---|---|---|---|
| 1. | 37 | రూ. 13,276/- | శ్రీమతి కోనేరు విజయ శ్రీ, సుమన్ సురేష్ నాయక్ మరియు కోనేరు వెంకట కృష్ణారావు. |

తేది: 12.03.2026, ప్రదేశం : నాగార్జున నగర్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**ఇండియన్ బ్యాంక్** — ALLAHABAD
**ఎస్.హెచ్.ఎస్ పటమట బ్రాంచి,** నిర్మల కాన్వెంట్ రోడ్డు, పటమట, విజయవాడ, ఏపి-520010.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**Notice of sale under Rule 6(2), 8(6) & 8(9) of The Security Interest (Enforcement Rules) 2002 under The Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన బకాయి మొత్తము వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై విక్రయించబడునని యావన్మందికి ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఇందుమూలముగా సూచించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు చెల్లించాల్సిన బకాయిలు, తదుపరి వడ్డీ ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వాటిపై ఖర్చులతో పాటు ప్రతి ఖాతాకు చెల్లించాల్సిన మొత్తాన్ని రికవరీ చేయడానికి ఆధారం.

**ఈ వేలం తేది మరియు సమయం: 15.04.2026, ఉ.11.00 గం. నుండి సా.05.00 గం. వరకు**

నోడల్ బ్యాంక్ అకౌంట్ నెం. & అకౌంట్ పేరు: 6125500634 - ఈ-ఆక్షన్ ఇ.యం.డి అకౌంట్, విజయవాడ జోన్ బ్రాంచి పేరు & ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి, ఐ.ఎఫ్.ఎస్.సి: IDIB 000 G001

ఆస్తులను మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను తనిఖీ చేయు తేది మరియు సమయం: 12.03.2026 నుండి 13.04.2026 మధ్యన ఉ.10.00 గం. నుండి సా.04.00 గం. వరకు

టెండర్ ఫామ్ తో పాటు కె.వై.సి డాక్యుమెంట్లు సమర్పించుటకు తేది మరియు సమయం: 12.03.2026 నుండి 13.04.2026 మధ్యన ఉ.10.00 గం. నుండి సా. 04.00 గం. వరకు

ఇ.యం.డి సొమ్మును గ్లోబల్ ఇ.యం.డి వాలెట్‌లో ట్రాన్స్‌ఫర్ చేయుటకు చివరి తేది: 15.04.2026

**ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1. శ్రీ లంక శ్రీధర బాబు,** డి.నెం. 57-13-11, ఫ్లాట్ నెం. 2, మొదటి అంతస్తు, శ్రీ నిలయ రెసిడెన్సీ, పి & టి కాలనీ, 2వ లైన్, పంట కాలువ రోడ్డు, పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా. **2. శ్రీమతి మోపాటి పుష్ప కుమారి,** భర్త: శ్రీ లంక శ్రీధర బాబు, డి.నెం. 57-13-11, ఫ్లాట్ నెం. 2, మొదటి అంతస్తు, శ్రీ నిలయ రెసిడెన్సీ, పి & టి కాలనీ, 2వ లైన్, పంట కాలువ రోడ్డు, పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా

**బ్యాంక్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం: ది.10-03-2026 నాటికి రూ. 56,90,995/- ప్లస్ రియలైజేషన్ తేది వరకు వడ్డీ & ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు**

**స్థిరాస్తి వివరములు**

శ్రీ లంక శ్రీధర బాబు మరియు శ్రీమతి మోపాటి పుష్ప కుమారి గార్ల పేరున గల ఆస్తి: కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, ఆర్.ఎస్.నెం. 140/3, డోర్ నెం. 57-13-15/12 లో గల మొత్తం 944.45 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలంలో 47.22 చదరపు గజాలు (39.48 చ.మీ.లు) అవిభక్త వాటా మరియు అందులోని శ్రీ నిలయ రెసిడెన్సీ మొదటి అంతస్తులో గల ఫ్లాట్ నెం. 2 లో గల ప్లింత్ ఏరియా 1396 చదరపు అడుగులు. ఇందులో 180 చదరపు అడుగుల కామన్ ఏరియా మరియు 225 చదరపు అడుగుల పార్కింగ్ ఏరియా కలిసి ఉన్నాయి. దీనికి సంబంధించిన అన్ని సులభ హక్కులు కలిగి ఉన్న ఆస్తి. **స్థలం యొక్క హద్దులు: తూర్పు:** అచ్చయ్య గ్రంథాలయం యొక్క ఆస్తి, **దక్షిణం:** కొడాలి బాబు రావు గారి ఆస్తి, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** గెత్సెమనే ప్రార్థనా మందిరం. **శ్రీ నిలయ రెసిడెన్సీ మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 2 యొక్క హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఖాళీ స్థలం.

| | |
|---|---|
| ఆస్తి పై తాకట్టు రుణభారాలు : లేవు | రిజర్వు ధర: రూ. 55,46,000/- |
| ధరావత్తు : రూ. 5,50,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/- |
| ప్రాపర్టీ ఐడి.నెం: IDIB50381666348 | |

(గమనిక : బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు) బిడ్డరు దారులు సంబంధిత ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్ **PSB Alliance Pvt. Ltd.** వారి వెబ్‌సైట్ **(https://baanknet.com)** ను సందర్శించగలరు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, సాంకేతిక సహాయం కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెం.82912 20220కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి, బయానా స్థితిని తెలుసుకొనుటకు support.baanknet@psballiance.com కు ఇమెయిల్‌లో సంప్రదిరచగలరు.

ఆస్తి వివరాలు మరియు ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు **https://baanknet.com** మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు దయచేసి **PSB Alliance Pvt. Ltd.** ను సంప్రదించండి. హెల్ప్ డెస్క్ నెం: **8291220220.**

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబర్లు ఉపయోగించి వెబ్‌సైట్ **https://baanknet.com** నందు సంప్రదించగలరు.

తేది: 10.03.2026 — అధీకృత అధికారి, సెల్: 9674610988
ప్రదేశము: విజయవాడ — ఇండియన్ బ్యాంక్

Scanned with OKEN Scanner